**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:125 | volume::1, Issue:125 | బుధవారం 03 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# తెలంగాణ రాజ్‌భవన్ పేరు మార్పు

## ప్రభుత్వం 'లోక్ భవన్'గా నోటిఫికేషన్

- వలసవాద భావజాలం తొలగింపు దిశగా పేర్ల మార్పు...
- కేంద్ర సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం...
- ఇతర రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు...




హైదరాబాద్, డిసెంబర్ 2 : తెలంగాణ ప్రభుత్వం రాజ్‌భవన్ పేరును 'లోక్ భవన్'గా మార్చేందుకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం కేంద్ర ప్రభుత్వ సూచనల అనంతరం తీసుకోబడింది. వలసవాద కాలపు నిర్మాణాలు, పేర్లలో ప్రతిఫలించిన అధికార వాద భావజాలం తొలగించి, ప్రజాస్వామ్య పునాదులను ప్రతిబింబించేలా పేర్లను మార్చాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించిన నేపథ్యంలో, ఈ మార్పు అమల్లోకి వచ్చింది. కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ దేశంలోని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు లేఖ రాసి, రాజ్‌భవన్, రాజ్ నివాస్ వంటి పేర్లు ప్రజాస్వామ్య దృక్పథానికి అనుగుణంగా లేవని, అవి వలసవాద వారసత్వంతో ముడిపడి ఉన్నాయని పేర్కొంది. ప్రజల ప్రాముఖ్యత ప్రతిబింబించే శైలిలో ఉన్న పేర్లు అధికార భవనాలకు ఉండాలని సూచించింది. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఈ మార్పుల్లో ముందంజ వేశాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, గుజరాత్, అసోం, కేరళ, త్రిపుర, ఒడిశా రాష్ట్రాలు తమ రాజ్‌భవన్‌ల పేర్లను 'లోక్ భవన్' లేదా 'లోక్ నివాస్'గా మార్చి నోటిఫికేషన్లు జారీ చేశాయి. తెలంగాణ ఈ జాబితాలో తాజాగా చేరింది. పేర్ల మార్పు అనేది సాంప్రదాయిక ధోరణి నుంచి బయటపడాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యతగా గుర్తించిన చర్యగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ భవనాల పేర్లు ప్రజల ప్రతినిధిత్వం, స్వాతంత్ర భావజాలం, పాలనా విలువలకు అనుగుణంగా ఉండాలని, ఈ నేపథ్యంలో తీసుకున్న నిర్ణయాన్ని సాంస్కృతిక–పరిపాలనా సంస్కరణగా చూస్తున్నారు. రాజ్‌భవన్‌ని 'లోక్ భవన్'గా మారు పేరుతో పిలిచే చర్య రూపకల్పన పూర్తయిన అనంతరం, సంబంధిత శాఖల శాసన ప్రక్రియలు, బోర్డులు, పత్రాల్లో మార్పులు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ మార్పుని త్వరితగతిన అమలు చేస్తుందని, తద్వారా కేంద్ర మార్గదర్శకాల అమలులో తమ భాగస్వామ్యాన్ని చాటుకున్నట్టు పేర్కొంటోంది.

## ప్రధాని కార్యాలయం ఇక నుంచి సేవాతీర్థ్



న్యూఢిల్లీ, డిసెంబర్ 2 ఫ దేశపాలనలో కీలక పాత్ర పోషించే ప్రధాన మంత్రి కార్యాలయానికి కేంద్ర ప్రభుత్వం కొత్త పేరు కట్టింది. ఇకపై ప్రధాన మంత్రి కార్యాలయం "సేవాతీర్థ్" పేరుతో కొనసాగనుంది. నూతనంగా నిర్మించిన ఢిల్లీలోని కార్యాలయ భవనానికి ఈ నామకరణం అధికారికంగా అమల్లోకి వచ్చింది. నవంబర్ 25న కేంద్ర హెూంశాఖ ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన ప్రకారం ప్రధాన మంత్రి కార్యాలయం పేరును సేవాతీర్థ్‌గా, రాష్ట్రపతి భవనాలుగా ఉన్న రాజ్‌భవన్‌ల పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ప్రక్రియలో భాగంగానే ఇవాళ పీఎంఓకు 'సేవాతీర్థ్' అని నూతన పేరును అమలు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా భవనాల పాత నామకరణం నుంచి ప్రజలకు మరింత చేరువయ్యే పేర్లను ఇవ్వాలనే కేంద్ర విధానంలో మరో అడుగు ముందుపడింది. అందులో భాగంగా ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర రాజ్‌భవన్‌లను 'లోక్‌భవన్'గా మార్చాయి. ఈ జాబితాలో త్వరలో తెలంగాణ కూడా చేరనుంది. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌కు 'లోక్‌భవన్'గా పేరు పెట్టే ప్రక్రియ పూర్తయినట్లు అధికార వ్యవహారాల దృష్ట్యా సమాచారం అందుతోంది. కేంద్రం తీసుకున్న ఈ చర్య దేశ రాజకీయ వాతావరణంలో విస్తృత చర్చకు దారితీస్తోంది. పేర్ల మార్పు ద్వారా ప్రజలకు మరింత సమీపతను చాటుకునే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాసేవ మార్గంలో ప్రభుత్వ భవనాల పాత్రను ప్రతిబింబించేలా సేవాతీర్థ్, లోక్‌భవన్ వంటి పేర్లు నిర్ణయించడమే ప్రధాన ఉద్దేశ్యమని కేంద్ర వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఓటర్ల జాబితా సవరణపై రగడ

# రాజ్యసభ వాయిదా



న్యూ ఢిల్లీ, డిసెంబరు 2 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో విపక్షాలు భారీ ఆందోళనకు దిగడంతో ఉభయసభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఓటు చోరీ, గద్దీ చోరీ అంటూ విపక్ష ఎంపీలు వరుసగా నినాదాలు చేయడంతో శీతాకాల సమావేశాల మూడో రోజూ సభ పనులు పూర్తిగా దెబ్బతిన్నాయి. లోక్‌సభలో ఉదయం సమావేశం ప్రారంభమైన వెంటనే విపక్షాలు నినాదాలు మొదలుపెట్టాయి. స్పీకర్ పలుమార్లు శాంతి పాటించాలని కోరినా పరిస్థితి అదుపులోకి రాలేదు. ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ ప్రారంభమైన తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. దాంతో 2 గంటలకు, అనంతరం సాయంత్రం వరకు కూడా ఎలాంటి మార్పు రాకపోవడంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు. కొన్ని అంశాలపై చిన్నచిన్న చర్చలు మాత్రమే జరిగాయి. ఇలా ఉభయసభల్లో కూడా పనితీరు నిలిచిపోవడంతో పెద్దల సభ అయిన రాజ్యసభ కూడా రేపటికి వాయిదా పడింది. శీతాకాల సమావేశాల ప్రారంభం నుంచే సవరణ అంశంపై విపక్షాలు కఠిన వైఖరి అవలంబిస్తుండడంతో రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉద్రిక్తత కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై

# మహా ధర్నా




- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ...

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 2, మనవార్త** తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురవుతున్న పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ వెల్లడించారు. మాసాబ్ ట్యాంక్ లోని సమాచార భవన్ వద్ద ఉదయం 10 గంటలకు ఈ ధర్నా ప్రారంభమవుతుందని చెప్పారు. మంగళవారం బషీర్ బాగ్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పాత్రికేయులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని.. పోరుబాట పడతామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాత్రికేయుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారని చెప్పారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయాన్ని

# ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



- మన్మోహన్ సింగ్ పేరుతో తెలంగాణలో కొత్త విద్యా యుగానికి శ్రీకారం...
- ఖమ్మం జిల్లాలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశం...
- విద్య, నీటి పారుదల రంగాలకు ప్రాధాన్యతతో రాష్ట్రాభివృద్ధి లక్ష్యం...

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 2 : దేశంలోనే మొదటి భూ విజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ఈ విశ్వవిద్యాలయానికి మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరును పెట్టినట్టు ఆయన తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ విద్యాసంస్థను ప్రాముఖ్యంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకటి శ్రీహరి తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంస్థ స్థాపన ప్రాంతానికి విద్య, పరిశోధన, ఉపాధి పరంగా ఉపయోగపడనుందనే అభిప్రాయం వ్యక్తమైంది. టెలంగాణ ఆత్మకాంక్ష – చారిత్రక నేపథ్యం గుర్తుచేసిన సీఎం.. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆరు దశాబ్దాల క్రితం తెలంగాణ స్వరాష్ట్ర భావన పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లోనే పుట్టిందని చెప్పారు. ఆ ఆకాంక్షను నెరవేర్చడంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అందుకే ఈ విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టినట్టు వివరించారు. దేశాన్ని సంక్షోభం నుంచి సంక్షేమ దిశగా నడిపించిన నేతగా మన్మోహన్ సింగ్ పేరు నిలుస్తుందని, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ఆయన స్ఫూర్తి అని ముఖ్యమంత్రి ప్రశంసించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చూపిన మార్గదర్శక తత్వంతో విద్య, నీటి పారుదల రంగాలను బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు. ఖనిజ సంపద – పరిశోధనకు కేంద్రం.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అపారమైన ఖనిజ సంపద ఉన్నట్టు ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సింగరేణి వంటి పెద్ద సంస్థలు ఉన్న ప్రాంతంలో ఖనిజ సంపదపై అధ్యయనం, పరిశోధన, అన్వేషణ చేయడానికి అవసరమైన వేదికగా ఈ విశ్వవిద్యాలయం పనిచేస్తుందని చెప్పారు. బహిష్కృత ప్రాజెక్టులకు నూతన ఊపిరి. ఈ ప్రాంతంలో చాలా సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించే బాధ్యత ప్రభుత్వమిదేనని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి విద్య, పారుదలే ఆధారం.. తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలన్న దృఢ సంకల్పంతో విద్య, నీటి పారుదల రంగాలకు ప్రాముఖ్యతనిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. శాస్త్ర సాంకేతికత, పరిశోధన, పరిశ్రమల సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఈ విశ్వవిద్యాలయం భూ విజ్ఞాన శాస్త్రం రంగంలో దేశానికి మార్గనిర్దేశక కేంద్రంగా మారాలని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఆదర్శనగర్‌లో 30 ఏళ్ల మురుగు సమస్యపై

# కమిషనర్ పరిశీలన



హైదరాబాద్, డిసెంబర్ 2 :హిమాయత్‌నగర్, ఆదర్శనగర్ బస్తీ పరిసరాల్లో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న మురుగు నీటి సమస్యను హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు నీరు సాఫీగా వెళ్లకపోవడం, ఇళ్లలోకి పోటెత్తడం, బోరు బావుల్లోకి చేరి తాగునీరు కలుషితం కావడం వంటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. ప్రాంతానికి దగ్గరలోనే హుస్సేన్‌సాగర్ నాలా ఉన్నప్పటికీ, వర్షాకాలంలో వరదనీరు కూడా కలిసి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని గుర్తించారు. ఈ పర్యటనలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ ప్రాంత సమస్యను కమిషనర్‌కు వివరించారు. "పై ప్రాంతాల నుంచి వచ్చే మురుగు, వరదనీరు మాపై భారంగా పడుతోంది. ముప్పై ఏళ్లుగా ఇదే పరిస్థితి" అని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులను విన్న కమిషనర్, సమస్యను బస్తీ వరకే కాదు, హుస్సేన్‌సాగర్ నాలా వరకు పూర్తి స్థాయిలో పరిష్కరించే పనులు చేపడతామని హామీ ఇవ్వడంతో స్థానికుల్లో ఊరట నెలకొంది. వెంటనే పనులు ప్రారంభించండి.. మురుగు, వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, వెంటనే పనులు ప్రారంభించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## తల్లి కొడుకు మృతి గ్రామంలో అలుముకున్న విషద చాయలు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ మూడు( మన వార్త ప్రతినిధి)** రెండేళ్ల కుమారుదుని చంపి తల్లి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఖాజాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది, చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో అఖిల తన కుమారుడు రెండు సంవత్సరాల రియాన్స్ గౌడ్ కి ఉరివేసి ఆ తర్వాత తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేస్తుంది మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన సంఘటనపై విచారణ చేపట్టారు, అఖిల అత్తమామలే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని బంధువులు ఆరోపించారు, తల్లి కొడుకులు మృతి చెందదడంతో గ్రామంలో ఒక్కసారి విషాద ఛాయలు అలుముకున్నాయి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు,ఈ సందర్భంగా సిఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ అఖిల భర్త చనిపోవడంతో తన అత్తమామల దగ్గరే ఉంటుందని కొద్ది రోజుల క్రితం తన మేనమామ స్వగ్రామమైన సంకాపూర్ లో ఉండడం జరిగిందని నిన్నటి రోజే ఖాజాపూర్ రావడం ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని మృతురాలి మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని పూర్తి విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు, మృతురాలి అత్తమామలే అఖిలను చంపారని బంధువులు ఆరోపిస్తున్నట్లు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్

**-బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 02** రాజన్న సిరిసిల్ల బోయినపల్లి గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు. లారీలు అందుబాటులో ఉండాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 02** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.



## టీయూడబ్ల్యూజే మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ...

**-జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ,మారుపాక అనిల్ కుమార్ పిలుపు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి )**జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్ అలీ,జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ ల పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర,జాతీయ,జిల్లా,మండల నాయకులు తోడ్పడాలని,యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రాకం సుమన్,ఏనుగుల మహేందర్,కొయ్యడ రాజయ్య,కముటం పర్శరాం,కందారం ఆంజనేయులు,గుండ రవిందర్,బండారి శ్రీనివాస్,కాసుపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్స్‌ప్లోర్ ఎడ్యుకేషన్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసిన విద్యోత్సవం


**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 2:** మన వార్త:అల్వాల్‌లోని బెథనీ అకాడమీ నిర్వహించిన ఎక్స్‌ప్లోర్ ఎడ్యుకేషన్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘన విజయం సాధించింది. విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రైమరీ విభాగానికి చెందిన విద్యార్థులు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 4.00 గంటల వరకు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ లీనా వరణాసి మాట్లాడుతూ. విద్య మన ఆలోచనలను, ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్థితిని,వ్యక్తిత్వాన్ని మార్చే శక్తి కలిగిన అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. విద్యార్థుల్లో విలువలు, శిస్తు, ఆత్మవిశ్వాసం, సమాజానికి ఉపయోగపడే నాగరికతను పెంపొందించడమే మా సంస్థ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. బెథనీ అకాడమీ ప్రతినిత్యం విద్యార్థుల వ్యక్తిగత విద్యా ప్రగతితో పాటు సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధికి సమతౌల్యం కల్పిస్తూ, మంచి ప్రవర్తన, శిస్తు, సద్గుణాలు కలిగిన బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అనుభవం ఆధారిత, క్రియా ఆధారిత, పరిశీలన ఆధారిత విద్యను ప్రోత్సహించేందుకు నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో ప్రతి విద్యార్థి తన ప్రత్యేక ప్రతిభను మెరవజేశాడు. విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు, మేధోపరమైన ప్రతిభ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు తల్లిదండ్రులు మరియు అధ్యాపకులచే ప్రశంసించబడ్డాయి. విద్యార్థుల ప్రదర్శనలు మా అంచనాలను మించి నిలిచాయి. ప్రతి చిన్నారి తనలోని దాగి ఉన్న ప్రతిభను వెలిగించాడు. అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా ప్రిన్సిపాల్ లీనా వరణాసి విద్యార్థులకు, తల్లిదండ్రులకు,శ్రమశీల సిబ్బందికి, ముఖ్యంగా సంస్థ చైర్మన్ వనజా అల్వాల్ కి ధన్యవాదాలు తెలిపారు. మా సంస్థకు అందిస్తున్న మద్దతు, ప్రోత్సాహం వల్లే ఇలాంటి విద్యాత్మక కార్యక్రమాలు మరింత ఉన్నతస్థాయి చేరుతున్నాయి అని పేర్కొన్నారు. "ఎక్స్‌ప్లోర్ ఎడ్యుకేషన్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలు, విజ్ఞానం పట్ల చూపిన ఆసక్తి, నాయకత్వ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యాచరణల ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను మరింతగా వెలికితీసేందుకు బెథనీ అకాడమీ కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.



## సిపిఎం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 9 వ వార్డు అభ్యర్థి పసుల కోటయ్య నామినేషన్ దాఖలు

**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్ 2 మన వార్త ప్రతినిధి** వెంకటాపూర్:–మంగళవారం– సిపిఎం పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ లు బలపరిచిన వెంకటాపూర్ గ్రామపంచాయతీ 9వ వార్డు అభ్యర్థిగా పసుల కోటయ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, మాట్లాడుతూ పసుల కోటయ్య నిత్యం ప్రజాధరణ పొందినటువంటి నిత్యం ప్రజల తోటి కలిసి ప్రజా సమస్యల మీద పనిచేసే వ్యక్తిగా వార్డు గ్రామ అభివృద్ధికై పాటుపడతాడని ఆయనను ప్రజలు ఆదరించాలని ఆయన అన్నారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్వాల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిల్కూరి ఐలయ్య, రామాచారి, సిపిఐ నాయకులు బండి నరసయ్య, సిపిఎం నాయకులు రెడ్డి రామస్వామి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





## వాహనాల తనిఖీల్లో 30,59,500 నగదు స్వాధీనం...

**-ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి...**

**చేగుంట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం మక్కరాజ్ పేట్ జంక్షన్ ధాబా వద్ద చేగుంట పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. దాచారం గ్రామం, గజ్వేల్ మండలానికి చెందిన దంపతులు గుండెల్లి శిరిష మరియు యాదగిరి ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా, వారి వద్ద ఉన్న సరైన పత్రాలు లేని 30,59,500/- నగదును పోలీసులు గుర్తించారు. నగదు గురించి స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడంతో, ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు నమోదు చేసి, స్వాధీనం చేసిన నగదును తదుపరి విచారణ కోసం సంబంధిత అధికారులకు అప్పగించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు రవాణా, ఓటర్లను ప్రలోభపరచే ప్రయత్నాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు.



## ఆటోలో మర్చిపోయిన 18 తులాల బంగారం

**- అల్వాల్ పోలీసుల చురుకైన సంధానం...**

**-బాధితురాలికి మూడు గంటల్లోనే బంగారు నగలను తిరిగి అప్పగించిన పోలీసులు....**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 2 మన వార్త :** ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నుంచి బొల్లారం తుర్కపల్లి ప్రాంతానికి గృహప్రవేశం కార్యక్రమం నిమిత్తం వచ్చిన షేక్ సనా తిరుగు ప్రయాణం కోసం సఫిల్ గూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. అయితే ట్రైన్ మిస్ కావడంతో రాత్రివేళ తిరిగి బొల్లారం తుర్కపల్లికి ఆటోలో చేరుకున్నారు. ప్రయాణంలో తీసుకొచ్చిన లగేజ్ మొత్తం ఇంటిలోకి తీసుకొచ్చినప్పటికీ, విలువైన బంగారు ఆభరణాలు ఉన్న ఒక ముఖ్యమైన బ్యాగ్ మాత్రం ఆటోలోనే మర్చిపోయారు. మరుసటి రోజు గ్రహించిన ప్రమాదం ఉదయం లగేజ్ చెక్ చేసిన సమయంలో ఒక బ్యాగ్ మిస్సైందని గుర్తించిన కుటుంబ సభ్యులు, అందులో 18 తులాల విలువైన బంగారు నగలు ఉన్నాయని తెలుసుకొని తక్షణమే అల్వాల్ పోలీసులను ఆశ్రయించారు. ఆదివారం మధ్యాహ్నం బాధితులు అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్కడి సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ వెంటనే స్పందించారు. పోలీసుల చురుకైన చర్య ఎస్ హెచ్ ఓ అల్వాల్ డిఐ. తిమ్మప్ప ఆదేశాల మేరకు, ఎస్సై చంద్రశేఖర్ పర్యవేక్షణలో పోలీసులు వేగంగా చర్యలు ప్రారంభించి, కేవలం మూడు గంటల్లోనే ఆ ఆటోను ట్రేస్ చేసి స్టేషన్‌కు రప్పించారు. ఆటో డ్రైవర్ రాజేష్ తమ బాధ్యతను నిబద్ధతగా నిర్వర్తిస్తూ, బ్యాగ్ మరియు అందులోని బంగారు నగలను తమ వద్ద సురక్షితంగా ఉన్నాయని చెప్పి పోలీసులకు అందజేశారు. బాధితురాలికి నగల అప్పగింత పోలీసులు ఆ బ్యాగ్‌ను ధృవీకరించి, అందులో ఉన్న 18 తులాల బంగారు ఆభరణాలను యథావిధిగా బాధితురాలికి అప్పగించారు. తమ సొత్తు సురక్షితంగా తిరిగి లభించడంతో బాధిత కుటుంబం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ రాజేష్‌కు అభినందనలు విలువైన ఆస్తిని స్వచ్ఛందంగా తిరిగి ఇచ్చిన ఆటో డ్రైవర్ రాజేష్ నిజాయితీపై పోలీసు అధికారులు మరియు స్థానికులు అభినందనలు తెలిపారు. ప్రయాణికులకు పోలీసుల సూచన ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ. ప్రయాణ సమయంలో విలువైన వస్తువులను తప్పనిసరిగా జాగ్రత్తగా ఉంచుకోవాలి. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలి అని సూచించారు. అల్వాల్ పోలీసుల వేగవంతమైన స్పందన, బాధ్యతతో వ్యవహరించిన ఆటో డ్రైవర్ బాధితురాలికి సురక్షితంగా నగలు చేరడం సమాజంలో విశ్వాసాన్ని మరింత పెంచే ఘటనగా నిలిచింది.



# జననాయకుడికి జన సముద్రం

**ములుగు జిల్లా డిసెంబర్2 మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థి ల్యాద శ్యాంరావు నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో నామినేషన్ పక్రియ పూర్తి చేశారు...అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించిన ఎన్నికల సమరం...మంత్రి ధనసరి సీతక్క ఆశీస్సులతో...జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సహాయ సహకారాలతో...అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రతి గడపగడపకు తిరుగుతూ విజ్ఞప్తి చేశారు...స్థానికంగా నిత్యం ప్రజలతో ఉంటూ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తున్న ల్యాద శ్యాంరావు మల్లంపల్లి మేజర్ గ్రామపంచాయతీ నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ల్యాద శ్యాంరావు మరియు 12 మంది వార్డు సభ్యులు నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో అంబేద్కర్ కి పూలమాల వేసి అక్కడినుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ములుగు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలకు కృషి చేసే వ్యక్తులు ల్యాద శ్యామ్ రావు అని అన్నారు. ల్యాద శ్యాంరావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. మహిళకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ రూ. 10లక్షలకు పెంపు, రూ. 500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నాలకు రూ. 500 బోనస్, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ , ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, వరుస నోటిఫికేషన్ లతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మంత్రి సీతక్క కృషి తో 20 నెలలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన పలు రకాల అభివృద్ధి పనులు మరియు పథకాలతో మల్లంపల్లి మండలాన్ని అభివృద్ధి పథాన నడిపింది అని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గెలిపించాలని ప్రజలను కోరుతూ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తి రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి తో పాటుగా మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# మంచితనానికి మారుపేరుగా నిలుస్తు సేవలు

-Grama Swarajya

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన (వార్త ప్రతినిధి )డిసెంబర్ 2:**ప్రచారం కోసం కాదు ప్రేరణ కోసం,సహాయం కోసం కాదు బాధ్యత కోసం,సమాజానికి ఒక చిన్న సేవ అందించాము. సాధారణంగా మా సంస్థ సబ్సిడీ ధరపై సైకిళ్ళు అందజేస్తూ ఉంటుంది. కానీ ఈ ప్రత్యేకమైన రోజు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద కుటుంబానికి చెందిన ఒక కష్టపడే బాలికకు పూర్తిగా ఉచితంగా ఒక సైకిల్ అందజేయాలని మా టీం నిర్ణయించింది. ఇది ఒక వస్తువు ఇవ్వడం కాదు ఒక భవిష్యత్తుకు దారిదీపం. ఇది ఒక సైకిల్ కాదు ఒక కలకు రెక్కలు. దూరంగా ఉన్న పాఠశాలకు నడకతో వెళ్ళే కష్టం తగ్గించి,విద్యా ప్రయాణాన్ని ప్రోత్సహించేందుకు మా సంస్థ ఈ సేవను గర్వంతో అందించింది. కార్యక్రమంలో తోడ్పడిన పాల్గొన్నవారు: రవి మరియు ఫీల్డ్ కోఆర్డినేటర్: మరియు ఫీల్డ్ కోఆర్డినేటర్ పి హరి కృష్ణ హరీష్ జి. బట్టు బాబురావు బట్టు బాబురావువారి సేవా మనసుకు ప్రత్యేక అభినందనలు. అవకాశం ఇవ్వడం ఒకరి పని కాదు మన సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలి. సేవ చేసే చేతులు మనుషుల చేతులు కాదు దేవుని చేతులు. సేవే నిజమైన సంబరం. ధన్యవాదాలు,Deekonda Dushyanth Kumar Project Director, Grama Swarajya Samastha తదితరులు పాల్గొన్నారు.



## నల్లగుంట గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గా భూక్యా శ్రీదేవి నామినేషన్

**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్2 మన వార్త ప్రతినిధి** లక్ష్మీదేవిపేట క్లస్టర్లో నల్లగుంట గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శ్రీదేవి తో పాటు 10 మంది వార్డు సభ్యులు మొదటి వార్డు లో జవాజి రాజమ్మ,రెండో వార్డు లో సాద రమేష్,మూడో వార్డ్ లో మందల సృజన,నాలుగో వార్డ్ లో పొనగంటి రవి,ఏదో వార్డ్ లో భూక్యా శంకర్,ఆరోవ వార్డ్ లో బానోత్ కవిత, ఏడో వార్డ్ లో బల్ల చంద్రయ్య,ఎనిమిదోవ వార్డ్ లో ఇటీకాల సుమలత,తొమ్మిదవ వార్డ్ లో మోరె లింగస్వామి, పదోవ వార్డ్ లో ఇనుముల రాజేష్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భారీగా గ్రామ సీనియర్ నాయకులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 2 మన వార్త:**అల్వాల్ జిహెచ్ఎంసి పరిధి లోని అల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. స్థానిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్పొరేటర్ పై తమ అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెలిమెల మహేష్, జావేద్, పవన్, ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సతీష్, మహేష్ గౌడ్, రాజేందర్, దిలేర్ భాయ్ తదితర యువ నాయకులు పాల్గొని కార్పొరేటర్కు హారతిచ్చి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ. చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. సమస్యలు విన్న వెంటనే స్పందించి పరిష్కరించే ప్రయత్నం చేస్తారు. డివిజన్ అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రశంసనీయం. కాల్వలు, రోడ్లు, వీధి దీపాలు, మురుగునీటి సమస్యల పరిష్కారం,కాలనీ స్థాయి అభివృద్ధి పనుల్లో ముందుండి పనిచేశారు. ప్రజల మేలు కోసం పనిచేసే నిజమైన ప్రజా నాయకురాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చెలిమెల మహేష్ మాట్లాడుతూ. శాంతి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో డివిజన్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని,అల్వాల్ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు గుర్తుండిపోతాయని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు కూడా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. కేక్ కటింగ్ అనంతరం, నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, కార్పొరేటర్ దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, ప్రజా సేవలో మరింత విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, స్థానిక కాలనీ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# భారీ జనసమికరణ ర్యాలీతో సర్పంచ్ నామినేషన్ వేసిన తిరుపతిరెడ్డి



**కొడిమ్యాల: డిసెంబర్ 2 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మేజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారీ జన సమీకరణ డప్పు చప్పుళ్ళు కోలాటాలు నిర్వహిస్తు అట్టహాసంగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేసిన బి ఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థి సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అంబేద్కర్ గారికి నివాళులు అర్పించి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు స్వల్ప మెజారిటితో ఓటమిపాలైన నిరాశ చెందకుండా ప్రజలతో ఉంటూ ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకుంటూ మరోసారి మీ ఆశీస్సులు కోరుతూ ఈరోజు నామినేషన్ వేస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మల్లారెడ్డి కాలనీలో తాగునీటి పైప్లైన్ పనులకు శ్రీకారం:కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, డిసెంబర్ 2 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలోని మల్లారెడ్డి కాలనీలో తాగునీటి సరఫరా మెరుగుదలకు కీలకమైన పైప్లైన్ పనులకు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. 250 మీటర్ల పొడవునా 100 ఏంఏం డక్టైల్ ఐరన్ (డిఐ) వాటర్ సప్లై పైప్లైన్ ఏర్పాటు చేయబడనుంది. సుమారు 9 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో కీలక కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మరియు నివాసులు మురళీధర్, దీపక్,హరివర్ధన్, నాగిరెడ్డి,రాజశేఖర్, ప్రవీణ్,మురళి,రాకేష్, చందు,శ్రీనివాస్, వెంకటేష్,అర్జున్, సురేష్,శ్రీకాంత్,మూర్తి, జావేద్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, మల్లికార్జున్,సర్వేష్ యాదవ్,లడ్డూ రెడ్డి, వెంకటేష్,స్వామి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించాం. కొత్త పైప్లైన్ ఏర్పాటుతో కాలనీకి నిరంతరంగా, సకాలంలో నీటి సరఫరా అందుతుంది. ప్రజల అవసరాల దృష్ట్యా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తాం అని తెలిపారు. స్థానికులు కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ప్రాజెక్ట్ తాగునీటి సమస్యను గణనీయంగా తగ్గించి కాలనీకి ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.

## ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి...

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి...**

**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు. చ మానేరు చెక్ డ్యామ్ ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేయాలి. పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డాం ధ్వంసమైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యామును నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డాం ఎలా కృంగిపోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలి అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డాం ధ్వంసం కావడంతో నీళ్లు లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. చెక్ డ్యాం ధ్వంసం పై అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకోవడం కాకుండా రైతుల పక్షాన నిలబడాలన్నారు. ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఉత్సవాలు



**మధిర డిసెంబర్ 2( మన వార్త):**మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించి 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పల్లి వేట కార్యక్రమంలో కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన వాయిద్య బృందాలు, డీజే వాహనం కోలాట బృందాలు, మహిళలు, మాలదారులు స్వామివారి పాటలతో మధిర పురవీధులలో స్వామి వారి పల్లి వేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవం సందర్భంగా స్థానిక లడక్ బజార్ దేశభక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు మామిడి తోరణాలు కొబ్బరి ఆకులు అరటి అరటి బోదేలు కాషాయ త్వరణాలతో అందంగా అలంకరించారు. గ్రామోత్సవం అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్ప( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలదారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు...



**-గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతీలక్పతి పరిశీలించారు. నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సజావుగా పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందా అని పక్కాగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎలా నిర్వహించడం జరుగుతుందని పరిశీలించారు, నామినేషన్ల ప్రక్రియలో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ పక్రియ కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభుదాస్ ఎంపీడీవో దామోదర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

**-యండి మిన్హాజ్ టియుడబ్ల్యూజె అధ్యక్షులు...**


**జహీరాబాద్, డిసెంబర్ 2 (మన వార్త):** జర్నలిస్టుల హక్కులను సాధించుకుని తీరుతామని టియుడబ్ల్యూజె జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు యండి మిన్హాజ్ అన్నారు.



డిసెంబర్ 3 బుధవారం హైదరాబాద్ లో జరిగే జర్నలిస్టుల మహా ధర్నా సందర్భంగా మిన్హాజ్ మీడియాతో మాట్లాడారు. జర్నలిస్టులంతా ఐకమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా హైదరాబాద్ లో జరిగే జర్నలిసుల మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్లూజె) కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సిన రెగ్యులర్ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండానే కాలయాపన చేస్తోందని, హెల్త్ కార్డుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ గత 20 నెలలుగా కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాత అక్రెడిటేషన్ కార్డులను దఫ దఫాలుగా మాత్రమే రీన్యువల్ చేస్తూ, కొత్త కార్డుల జారీ విషయాన్ని అధికారులు అనవసర కారణాలు చెబుతూ వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై నిరసనగా డిసెంబర్ 3న ఉదయం 10 గంటలకు మసాబ్ ట్యాంక్, హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధరణా చేపడుతున్నామని, ఈ ధర్నాకు జహీరాబాద్ నియోజకవర్గంలోని జర్నలిస్టులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**మధిర డిసెంబర్2( మన వార్త ):**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మధిర మండలంలోని ప్రభుత్వ సిపిఎస్ ఉన్నత పాఠశాల మరియు మడుపల్లి పిఎంశ్రీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తరగతి గదుల పరిశీలన మరియు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో



సమీక్ష నిర్వహించిన అనంతరం ఏ ఎం ఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు అభ్యసన ఫలితాల సాధన దిశగా ప్రయత్నం చేస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు అందుబాటులోకి తేవాలని సూచించారు ఈ క్రమంలో శుభ్రమైన పరిసరాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో కూడిన తరగతి గదులు మరియు ఎక్స్పీరియన్స్ అనుభవం ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు డిజిటల్ టెక్నాలజీని ఇంటిగ్రేట్ చేస్తూ బోధన అభ్యసన ప్రక్రియలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ మధిర పాఠశాలకు సొంతంగా మూడు వేల రూపాయల విలువైన గ్రంథాలయ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ కు బహూకరించారు తమ పాఠశాలకు 3000 రూపాయల విలువైన గ్రంథాలయ పుస్తకాలు అందించినందుకు గాను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలి



**-హాస్టల్ యజమానులు మెరుగైన భద్రత కోసం పార్కింగ్ ప్రాంగణంలో సీసీటీవీహౌ కెమెరాలను ఏర్పాటు చూసుకోవాలి...**

**శేరిలింగంపల్లి డిసెంబర్ 02,(మన వార్త ప్రతినిధి**

రెగ్యులర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లో భాగంగా, మాదాపూర్ పోలీసులు వైఎస్ఆర్ విగ్రహం, 100 అడుగుల రోడ్డు, మాదాపూర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు అక్కడే ఒక బైక్ దొంగను పట్టుకున్నారు. అనంతరం సదరు దొంగను విచారణ జరిపి( రూ. 5,50,000) ఐదు లక్షలుహౌ విలువ చేసే పదమూడు (13) ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 5,50,000. నిందితునీ వివరాలు : పేరు :హౌ ముద్దమాన్ కురమయ్య తండ్రి పేరు : రాములు, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి : మేసన్ (మేస్త్రి),హౌ నివాస స్థలం : తెల్కపల్లె గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా.హ్యాండిల్స్‌కు తాళం వేయని బైక్‌లను నిందితుడు లక్ష్యంగా చేసుకుని. ఇంకా, తాళం వేయని వాహనాల విషయంలో, అతను వాటిని కాలినడకన కొంత దూరం నెట్టుకుంటూ వెళ్లి, ఆపై తన వద్ద ఉన్న డూప్లికేట్ తాళం చెవిని ఉపయోగించి వాహనాన్ని స్టార్ట్ చేస్తాడు. అదనంగా,నిందితుడు వృత్తిరీత్యా తాపీ మేస్త్రీ మరియు మద్యం సేవించడం అలవాటు చేసుకున్నాడుబీ తన విలాసవంతమైన జీవనశైలిని కొనసాగించడానికి, అతను బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని మాదాపూర్ జోన్ డిసిపి, వివరించారు. ప్రజలు తమ దివ్య చక్ర వాహనాల పట్ల జాగ్రత్త వహించాలని,జాగ్రత్తలను సూచించారు ఏదైనా అత్యవసర కాల్‌లో 100కి డయల్ చేయండివాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలకు తాళాలు వదలకండి.హౌ హాస్టల్ యజమానులు మెరుగైన భద్రత కోసం పార్కింగ్ ప్రాంగణంలో సీసీటీవీహౌ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే ఈ కేసుకు సంబంధించి పనిచేసిన పోలీస్ సిబ్బంది, కమీషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్ పర్యవేక్షణలో మరియు డీసీపీ, మాదాపూర్ జోన్ మరియు అదనపు డి ఐ ఆధ్వర్యంలో. మాదాపూర్ జోన్ డిసిపి, ఎస్‌హెచ్‌ఓ మాదాపూర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మరియు డిఎస్‌ఐ మరియు క్రైమ్ సిబ్బంది నిందితులను పట్టుకోవడంలో మంచి టీమ్‌వర్క్ చేయడం అభినందనీయం మరియు వారికి తగిన రివార్డ్ ఉంటుంది అంటూ అభినందించారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్న పైడాకుల అశోక్



**ములుగు జిల్లా డిసెంబర్( మన వార్త ప్రతినిధి 2)** మంత్రి సీతక్క ఆశీర్వాదాలతో... రెండవసారి ఏకగ్రీవంగా ములుగు జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న పైడాకుల అశోక్ కష్టపడిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులతో సత్కరిస్తుంది...మంగళవారం హైదరాబాద్ నందు గల గాంధీభవన్ నందు టిపిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని పైడాకుల అశోక్ అందుకున్నారు.ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ రెండవసారి నన్ను నమ్మి నాకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన ఏఐసీసీ అగ్ర నేతలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కష్టపడిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది అని, పనిని బట్టి వారికి పదవులు ఇస్తారని అన్నారు. నాకు మరొకసారి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సీతక్క అడుగు జాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తా అని అన్నారు.


## కాంగ్రెస్ పార్టీకి షాక్ బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు...

**రామయంపేట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)**మెదక్ జిల్లా రామయంపేట్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ




కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వ్యక్తులకు బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అండగా ఉంటుందని అన్నారు ఎలక్షన్ అన్న తర్వాత ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఎలక్షన్ ప్రజా సమక్షంలో జరగాలి అన్నారు, అధికారులు ఎక్కడ కూడా ఎలక్షన్ ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు, అనేక ప్రలోభాలకు గురిచేయాలని ప్రభుత్వం చూస్తుందని ఎద్దేవా చేశారు, ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు నిజాంపేట్ మండల కేంద్రానికి శ్రీకాంత్ గౌడ్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చురుకైన కార్యకర్తగా పనిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి రావడంతో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు నిజాంపేట బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఉన్నానని కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల మద్దతు లభించకపోవడంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల సహకారంతో కెసిఆర్ చేసినటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సర్పంచి ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట రామయంపేట మండల కేంద్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జియోమార్ట్ పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు..




**జమ్మికుంట ,డిసెంబర్2( మన వార్త ):** జమ్మికుంట పట్టణంలోని చౌరస్తా నుండి వీణవంక రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నటువంటి జియోమార్ట్ వద్ద వాహనదారులకు తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జియో మార్ట్ ముందు సరైన వాహన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వలన మార్టుకు వచ్చే వినియోగదారులు రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నడంతో నిత్యం వేలాది వాహనాలు తిరిగే రోడ్డు తరచూ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో తరచూ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం వేలాది వాహనాలు తిరిగే ముఖ్య రోడ్డు వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని, సరైన పార్కింగ్ సదుపాయం లేనటువంటి జియో మార్ట్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మూడవ విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం



జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామపంచాయతీలో డిసెంబర్ 3వ తేదీ నుండి జరగనున్న మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కొరకు చేసిన ఏర్పాట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, సిఐ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాను పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో మద్దతు ధర ప్రకారం నగదు జమ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలో చేపట్టిన పట్టణ ఆరోగ్య కేంద్రం, అమృత్ 2.0, సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదుల మరమ్మత్తు, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బానిసత్వ ఆలోచనలను చంపేద్దాం

**–టీబీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజలింగు మోతే....**

**మంచిర్యాల, డిసెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** బానిసత్వ ఆలోచనలను చంపేద్దామని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతే తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి మనిషికి జన్మహక్కుగా లభించేది స్వేచ్ఛ, గౌరవం, సమానత్వం అని అన్నారు. ఆ నియమాలను ధ్వంసం చేస్తూ, నిలిచిన ప్రతి రూపంలోని దోపిడీని ఆర్థిక బానిసత్వం నుండి మానవ అక్రమ రవాణా వరకు సమాజం మొత్తం కలిసి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక బానిసత్వం పేదరికం, వివక్ష, విద్యా లోపం, అసమాన అవకాశాల వల్ల ఇంకా కొనసాగుతోందని, బలహీన వర్గాలను రక్షించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, సాధారణ పౌరులు సైతం కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా మహిళలు, బాలికలు, దళితులు, ఆదివాసీలు, వలస కూలీలు ఎక్కువగా లక్ష్యంగా మారుతున్నందున వారికి రక్షణ, న్యాయం, అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వాలు మరింత శక్తివంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సమాజంలో ఎవరికైనా దోపిడీ, బలవంతపు పని, అక్రమ రవాణా అనుమానం కనిపించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వడం పౌర బాధ్యత అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టీబీఎస్ఎస్ నాయకులు అడ్వకేట్ పూర్ణ చందర్, తోకల రవి పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**నార్సింగి డిసెంబర్ 3 ( మన వార్త ప్రతినిధి)** నర్సింగ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు ల్యాబ్ ఫార్మసీ గది పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ వర్కర్ల సమావేశాన్ని ఆయన పరిశీలించారు ఆశ వర్కర్లకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు, హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించి వారికి వచ్చే బెనిఫిట్స్ గురించి తెలియజేశారు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ పిహెచ్ఎన్ఓ రేణుక, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, హెచ్ ఎస్ ఉమారాణి, ఎంఎల్ హెచ్పీలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాల ప్రతిభ కళాఉత్సవ్ –2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీలు

**–పోటీల కరపత్రాలను విడుదల చేసిన పట్టణ ఎస్సై రాజశేఖర్...**

**మందమర్రి, డిసెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో బాల ప్రతిభ కళాఉత్సవ్ –2025 రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సునార్కర్ రాంబాబు తెలిపారు. బాల ప్రతిభ కళాఉత్సవ్ –2025 రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల కరపత్రాలను మంగళవారం పట్టణ ఎస్సై రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, కోల్ బెల్ట్ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, చదువుతో పాటు ఇష్టమైన రంగులో రాణించాలని అన్నారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు సునార్కర్ రాంబాబు మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారులు ఎఝుడి మునీర్ స్మార్థకంగా డిసెంబర్ 6వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 6.00 గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని అన్నారు. నిర్వహించనున్న పోటీలను విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు 9908967967 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్ సలహాదారులు మడ్డి వేణుగోపాల్ గౌడ్, కార్యక్రమం ఇంచార్జి ముడారాపు శేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**–జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య...**

**మంచిర్యాల, డిసెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై, జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సంవత్సరాల నుండి 54 సంవత్సరాల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.



# నామినేషన్ వేయడానికి చిన్నారితో వచ్చిన తల్లి...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు రోజులుగా కొనసాగుతున్న నామినేషన్ల కార్యక్రమం నేడు చివరి రోజు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి అభ్యర్థులు భారీగా తరలివచ్చారు పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు చిన్న శంకరంపేట పంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డుకు చెందిన శ్యామల తన 8 నెలల చిన్నారితో వచ్చి నామినేషన్ వేశారు నామినేషన్ వేసేందుకు వచ్చిన శ్యామల తన చిన్నారి ఎత్తుకొని నామినేషన్ వేసేందుకు వరుసలో నిలబడి తన నామినేషన్ పత్రాన్ని అధికారులకు అందజేశారు.

# నిర్బంధాలతో పాలన సాగించలేరు



**–అక్రమ అరెస్టులు పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టండి.ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి: కాపు సీతాలక్ష్మి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2( మన వార్తా ప్రతినిధి )** అక్రమ అరెస్టులతో పాలన సాగించలేరని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు కాపు సీతాలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె స్పందిస్తూ.. ప్రజా పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాల పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడంపై దృష్టి పెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సీఎం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారని చెప్పారు. అరకొరగా ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆ చీరలనే కట్టుకొని సభకు రావాలని చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.


## శ్రీసమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి



**–రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ఎస్. ఎస్.తాడ్వాయి డిసెంబర్ 2 మనవార్త** శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, మేడారం రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని , రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రెలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువులోపు అభివృద్ధి,పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ఆటల పోటీల నిర్వహణ పై సమీక్షా




**భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భంగా బుధవారం ఉదయం 10.00గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ నందు దివ్యాంగ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మంగళవారంన సంబంధిత అధికారులతో బుధవారం నిర్వహించపోయే దివ్యాంగుల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమమునకు కావలసిన పనులను పూర్తి చేయాలని అలాగే దివ్యాంగ ఉద్యోగులు కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పత్రికా ముఖంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు కోరారు.

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి శివకుమార్...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శివకుమార్ సర్పంచ్ అభ్యర్థికి నామినేషన్ వేశారు గ్రామంలో ఇంటింటికి తిరిగి తన గెలిపించాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని యువతకు ఉపాధి కల్పిస్తానని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు, గ్రామంలో యువకులు వృద్ధులు తన విజయమే లక్ష్యంగా మద్దతునిస్తున్నారని ప్రజలందరి సహకారంతో గెలవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిన్న శంకరంపేట పిహెచ్సి ఆకస్మికంగా తలికి చేసిన డిఎంహెచ్వో...




**చిన్న శంకరంపేట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)** సూర్య శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ముందస్తు పురాణాలకు ప్రకారం అందుబాటులో ఉండాలని ఆయన సిబ్బందికి సూచించారు,. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి ఆస్పత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వైశాలి ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ...**

**బోయినపల్లి, డిసెంబర్ - 02 (మన వార్త ప్రతినిధి)**ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్ లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7 వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ స్కూల్ కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.



# నిర్బంధాలతో పాలన సాగించలేరు సీఎం రేవంత్ రెడ్డి

**-కొత్తగూడెం పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు...**
**- భద్రాద్రికొత్తగూడెంజిల్లాజాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2 (మన వార్తా ప్రతినిధి)**ఆరుగ్యారెంటీలు అమలుచేయలేక బిఆర్ఎస్. పార్టీ. నాయకులుఎక్కడ ప్రశ్నిస్తారని. ముందస్తు అరెస్టులను.చేస్తున్నారు భూపతి ప్రజా పాలన అంటే ఇదేనా, ప్రతిపక్షాల గొంతు నొక్కడం మే నా దీన్ని మేము బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూపతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మరియు సిబ్బంది నన్ను అక్రమంగా అరెస్టు చేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల వాగ్దానాలను నెరవేర్చలేదని దాన్ని ఎక్కడ ప్రశ్నిస్తామని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అక్రమ అరెస్టు చేస్తుందని దీని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని తెలియజేస్తున్న.



# పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ...

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ - 02 (మన వార్త)**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై తహసీల్దార్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ట్రైనర్లు పీ పీ టీ ద్వారా మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని తెలిపారు. వారికి సంబంధిత అప్లికేషన్లు ఎంపీడీఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని, వాటిని ఎస్ఈసీ నిబంధనల ప్రకారం నింపి అందజేయాలని సూచించారు. శిక్షణలో శిక్షణ నోడల్ అధికారి శేషాద్రి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ ఓ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**ఇల్లంతకుంట, డిసెంబర్ - 02 (మన వార్త )**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ మంగళవార తనిఖీ చేశారు. ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, పెద్దలింగాపూర్ గ్రామాల్లోని నామినేషన్ కేంద్రాలను జిల్లా సాధారణ పరిశీలకులు పరిశీలించారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎంపీడీఓ శశికళ సిబ్బంది ఉన్నారు.

# చేగుంట మారాలి అభివృద్ధి చెందాలి...



**-సర్పంచ్ అభ్యర్థి రమ్య డిశ్ రాజు...**

**చేగుంట డిసెంబర్ 3( మన వార్త ప్రతినిధి)** చేగుంట మేజర్ గ్రామపంచాయతీ బీసీ మహిళకు రిజర్వేషన్ కావడంతో గ్రామానికి చెందిన డిష్ రాజు సతీమణి రమ్య సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు, గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే రాజు తన సతీమణి రమ్య ను సర్పంచ్ బరిలో ఉంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేగుంట గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ముఖ్యంగా యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. నాయకురాలుగా కాకుండా సేవకురాలిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తు ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇచ్చారు, చేగుంట మారాలి అభివృద్ధి చెందాలనే నినాదంతో మీ ముందుకు వస్తున్నానని అవినీతికి అడ్డుకట్ట పారదర్శక పరిపాలననే ధ్యేయంగా మీ ముందుకు రావడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## అభిమానం చాటుకున్న ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్...



**వేములవాడ డిసెంబర్ 02 (మన వార్త )** చెన్నమనేని వికాస్ రావు జన్మదినం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయ మెట్లపైన అరటి పండ్ల పంపిణీ చేసిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఓదెల నరేష్ వేములవాడ పట్టణానికి చెందిన ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ మంగళవారం చెన్నమనేని వికాస్ రావు జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయ మెట్ల పైన వికలాంగులకు అరటి పండ్ల పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. వికలాంగుడు నరేష్ ప్రతి సంవత్సరాము లాగానే ఈ సంవత్సరము కూడా అరటి పండ్ల పంపిణీ చేసారు.నరేష్ చాలా పేద కుటుంబనికి చెందిన వికలాంగుడు వికాస్ రావు మీద అభిమానంతో బీమన్న ఆలయంలో అర్చన ఛేహించి తదనంతరం అరటి పండ్ల పంపిణీ చేసారు.నరేష్ కు ఎలాంటి ఉద్యోగం లేకున్నా వికాస్ రావు మీద ప్రేమ అభిమానంతో పంపిణీ చేసినట్టు తెలిపారు....

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**-ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ అగ్రగామిగా ఎదుగుదల.. సీఎం రేవంత్ రెడ్డి...**
**-పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం...**
**-సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2 (మనవార్త ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డిలతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.కొత్తగూడెంలో నెలకొల్పిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూమి రైతులు ఇస్తే స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఉపాధి లభించడంతో మొట్టమొదటిసారి తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడింది పాల్వంచ ప్రాంతంలోనని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఈ ప్రాంతం అందించిందని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వ విద్యాలయానికి పెట్టుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి చెందడానికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీ అమలు చేశారని, ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప విశ్వ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆనాటి ప్రధానమంత్రినెహ్రూ ప్రారంభించినవి అని అన్నారు.బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు,శ్రీశైలం నుంచి శ్రీరామ్ సాగర్ వరకు నీటి పారుదల ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ నిర్మించారని తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించి నందుకు ప్రజల తరపున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బిసి సంక్షేమ సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్...




**కరీంనగర్,డిసెంబర్02( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ లోని డిసిసి కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషలక్ష్మి , జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులను సీఐ సృజన్ రెడ్డి ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతు హుస్నాబాద్ లో నిర్వహించే సీఎం సభను అడ్డుకుంటామని వారు తెలిపారు. సీఎం కామారెడ్డి లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్ ను సభలో ప్రసంగించాలని లేనిపక్షంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రధాన రాజకీయ పార్టీ నేతలు అందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తూ సభ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 8 , 9 వ తేదీన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్ వద్ద మహాధర్నా , పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి వేలాదిమంది తో తరలి వెళ్తున్నామని తెలిపారు.త్వరలో బీసీల కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవానికి కృషి చేయండి...

**-నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**గ్రామ సర్పంచుల గెలుపే నా ధ్యేయమని, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ ఐక్యతగా ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్ ను కలుసుకొని ఓటు వేయమని కోరాలని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించాలని తెలిపారు.పోటీ చేసిన అభ్యర్థులు గెలవడానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



## 10 కోట్ల పనులతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్న పన్నాల దేవేందర్ రెడ్డి

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 2, మనవార్త.**మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డీఈ రూపా, ఏఈ శ్రవంతితో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు 10 కోట్ల నిధులు మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే వివిధ పనులు టెండర్ దశ పూర్తి చేసుకుని, పనులు మొదలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు సిసి రోడ్లు, బాక్స్ డ్రైనేజీ, పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాల్స్ పనులు పూర్తయ్యేలా, పార్కుల అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.



## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం...

**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునికిగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయున్ని ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని బిర్లా ప్లానిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం కోరపల్లి ఎంపీపీ ఎస్ కోరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుడిమళ్ల బలరాం ని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానించినందుకుగాను మంగళవారం గుడిమళ్ల బలరాం ను జమ్మికుంట మండల విద్యా వనరుల కేంద్రంలో మంథని హేమలత ఆధ్వర్యంలో మండల ఎస్జీటీ టీచర్ల తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ గుడిమళ్ల బలరాం సేవలను కొనియాడుతూ అతనికి మరిన్ని అవార్డులు రావాలని ఆ విధంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు బలరాం సేవలను కొనియాడారు. అవార్డు గ్రహీత గుడిమళ్ల బలరాం తనను సన్మానించిన ప్రతి ఒక్క టీచర్ ను పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ హేమలత,రవీందర్,నాగరాజు,ఎండి రజాక్ పాషా,నాగరాజు,కుమారస్వామి,.రాజరెడ్డి,వేణుగోపాల్,తిరుపతి,రాజు ,అజ్మీర తిరుపతి, రవి పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం...

**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. “ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**బెజ్జంకి, డిసెంబర్ 2( మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి గ్రామంలో శనిగరం గ్రామానికి చెందిన కాసారపు రాజయ్య పాడి రైతు ఆవు రోజువారి నిమిత్తం పశు పశుగ్రాసాన్ని కట్టేసిన ఆవు తాడూ తెంపుకొని ట్రాన్స్ఫారం వద్దకు వచ్చి చనిపోయింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని బాధితులు వేడుకుంటున్నాడు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన మహిపాల్ రెడ్డి..



**వీణవంక, డిసెంబర్02( మన వార్త ప్రతినిధి):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు ఎదురు దెబ్బ తగిలింది. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలం కిష్టంపేటకు చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్ధపల్లి మహిపాల్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చాలా కష్టపడుతున్నారని, ఆయనకు నా వంతు సహాయం అందించాలని స్థానిక సంస్థల ఎన్నికలో అన్ని గ్రామాల సర్పంచ్ లు బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని, కాంగ్రెస్ పార్టీ కి డిపాజిట్ కూడా రాదని బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల అభివృధి జరుగుతుంది అని పార్టీలో చేరాను అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బండారి ముతయ్య మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ

# అభిమానులకు ఉచిత ప్రవేశం



**హైదరాబాద్** హైదరాబాద్ క్రికెట్ అభిమానులకు ఈ సీజన్ పూర్తిగా పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. నగరంలో జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్ మ్యాచ్‌లకు ప్రేక్షకులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ క్రికెట్ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. స్టేడియాలకు వచ్చే ప్రతి అభిమానికి ప్రవేశం ఉచితం అని ప్రకటించడంతో, ప్రతిరోజూ మ్యాచ్ మైదానాలు సందడితో మార్మోగుతున్నాయి. కుటుంబాలు, విద్యార్థులు, యువతతో పాటు చిన్న పిల్లలు కూడా పెద్ద సంఖ్యలో మ్యాచ్‌లను ఆస్వాదిస్తున్నారు. ముఖ్యంగా ఈసారి పాల్గొంటున్న ప్రముఖ ఆటగాళ్ల కారణంగా ఉత్సాహం మరింతగా పెరిగింది.గాయంతో కొంతకాలం విరామం తీసుకున్న హార్దిక్ పాండ్య మళ్లీ మైదానంలో కనిపించడం అభిమానుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. అతడితో పాటు కృనాల్ పాండ్య కూడా అద్భుత ఫార్మ్‌లో రాణిస్తుండటంతో ఆశలు మరింత పెరిగాయి. వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్‌గా మంచి పేరు తెచ్చుకున్న ఇషాన్ కిషన్ కూడా ఈ సారి తన ఆడతీరుతో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. ఐపీఎల్‌లో తన దూకుడు బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన అభిషేక్ శర్మ ఈ టోర్నీలో కూడా అదే దూకుడు కొనసాగిస్తున్నాడు. టీమ్ ఇండియా పేసర్ మహ్మద్ షమీ అద్భుతమైన లైన్, లెంగ్త్‌తో కీలక వికెట్లు దక్కించుకుంటుండగా, చివరి ఓవర్లలో నైపుణ్యం కలిగిన హర్షల్ పటేల్ తన బౌలింగ్‌తో ప్రత్యర్థిని ఇరుకున పెట్టుతున్నాడు.ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంతో పాటు జింఖానా గ్రౌండ్, ఎల్బీ స్టేడియం ఎ ఈ మూడు మైదానాల్లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ప్రతి స్టేడియంలో భద్రత, పార్కింగ్, ఆహార పానీయాలు వంటి అన్ని సౌకర్యాలను సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆటగాళ్లు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.దేశీయ క్రికెట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ టోర్నీలో ఇంతమంది ప్రముఖులు ఒకేసారి ఆడటం చాలా అరుదైన సందర్భం. అందుకే అభిమానులు ఉచిత ప్రవేశం అవకాశాన్ని ఉపయోగించుకుని పెద్ద ఎత్తున స్టేడియాలకు చేరుకుంటున్నారు. మ్యాచ్‌ల అనంతరం ఆటగాళ్లతో తీసుకుంటున్న ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ యువత ఫుల్ జోష్‌లో ఉంది.హైదరాబాద్ మైదానాలు అంతా ఇప్పుడు క్రికెట్ కోలాహలంతో నిండిపోయాయి. రాబోయే రోజుల్లో మరింత భారీగా అభిమానులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

## అఖిల్ లెనిన్ షూటింగ్‌లో మార్పులు ఫ్యాన్స్‌లో ఆందోళన



**హైదరాబాద్** టాలీవుడ్ యువ హీరో అఖిల్ అక్కినేని ఎప్పటి నుంచో పెద్ద హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. తొలి చిత్రం నుంచి ఏజెంట్ వరకు ఆశించిన విజయాలు రాకపోవడంతో, ఈసారి లెనిన్ సినిమా తన కెరీర్‌ను మార్చే చిత్రమవుతుందన్న నమ్మకంతో అఖిల్ ముందుకు సాగుతున్నాడు. గ్రామీణ నేపథ్యంలో దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఇప్పటికే హీరోయిన్ విషయంలో మార్పు చోటుచేసుకుంది. మొదట శ్రీలీలను ఎంపిక చేసినా, షెడ్యూల్ సమస్యల వల్ల ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. ఇదే సమయంలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కథలో మార్పులు చేయడంతో భారీగా షూట్ చేసిన ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిగా రీషూట్ చేయాలని నిర్ణయించినట్టు యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయం షూటింగ్ షెడ్యూల్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. గత చిత్రం ఏజెంట్ భారీగా విఫలమైన నేపథ్యంలో అఖిల్ ఈసారి ఎలాంటి తప్పిదం జరగకుండా ప్రతీ సన్నివేశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. వరుస మార్పులు, రీషూట్‌లు సినిమా మీద నెగటివ్ ప్రభావం చూపుతాయేమో అన్న సందేహాలు అభిమానుల్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా, సినిమా టీమ్ ఎక్కువ కాలంగా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహంగా ఉన్నారు. అంతా లెనిన్ సినిమా విడుదలవ్వడాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నిజంగా అఖిల్ కెరీర్‌కు తగిన మలుపు తీసుకువస్తుందా అన్నది చూడాల్సిన విషయమే.

## టాలీవుడ్ బాక్సాఫీస్‌పై కొత్త డిబేట్.. ప్రేక్షకులే ఫెయిల్ అవుతున్నారా?



**హైదరాబాద్,** ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఆంధ్రా కింగ్ తాలూకా భారీ అంచనాల నడుమ విడుదలై పాజిటివ్ టాక్ అందుకున్నా, ఆ హైప్ బాక్సాఫీస్ వద్ద కనిపించకపోవడంతో సినిమా రన్ ఒక్కసారిగా కుదేలైంది. కథ, భావోద్వేగాలు, ఫీల్–గుడ్ ట్రీట్మెంట్ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నప్పటికీ, ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం మొదటి మూడు రోజుల్లో కూడా రూ.10 కోట్ల షేర్ మైలురాయిని తాకలేకపోవడం పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. రామ్‌కు వచ్చిన వరుస ఫ్లాప్‌ల ప్రభావమా? లేక ఫ్యామిలీ డ్రామా జానర్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఓవర్సీస్ మార్కెట్‌లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. రామ్ కెరీర్‌లో మొదటిసారి నార్త్ అమెరికా మార్కెట్లో వన్ మిలియన్ గ్రాస్ వస్తుందని అభిమానులు ఆశించినా, అక్కడ కూడా సినిమా ఆశించిన స్థాయిలో పికప్ కాలేదు. బ్రేక్ ఈవెన్‌కు మొత్తం రూ.23 కోట్ల షేర్ అవసరముండగా, ప్రస్తుత బాక్సాఫీస్ రన్ చూస్తే ఆ లక్ష్యం దాదాపు అసాధ్యమేనని ట్రేడ్ విశ్లేషకుల అభిప్రాయం. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియాలో "సినిమా బాగుంది అన్నారు కానీ థియేటర్లకు వెళ్లడం లేదు టాలీవుడ్ ఫెయిల్ అయింది" అంటూ వైరల్ అవుతున్న ఓ ట్వీట్ హల్‌చల్ చేసింది. ఆ ట్వీట్‌ను చాలామంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే చేసినదే అనుకున్నారు. దీంతో చర్చ వేడెక్కింది. అయితే కొద్దిసేపటికే ఆ అకౌంట్ నకిలీదని తేలడంతో నెటిజన్లు షాక్ అయ్యారు. ఒక్కసారిగా చూసి నిజమని అనుకున్నాం, సినిమా బాగుందంటూ మనమే చెప్పి థియేటర్లకు వెళ్లకపోతే ఎలా? అంటూ చాలా మంది స్పందించారు. పాజిటివ్ టాక్ ఉన్నా కలెక్షన్లు రాకపోవడంతో నెట్‌లో ఇప్పుడు కొత్త డిబేట్ మొదలైంది "ప్రేక్షకులు **VS** బాక్సాఫీస్". థియేటర్లకు రావాల్సిన సినిమాలను ఓటీటీ కోసం వేచి చూస్తూ, మనమే సినిమాలను ఫెయిల్ చేస్తున్నామేమో అని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్ పడిపోతోందని కాదు, ప్రేక్షకులే థియేటర్లకు రావడం తగ్గించడంతో సినిమాలు ఫెయిల్ అవుతున్నాయని కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మొత్తానికి ఆంధ్రా కింగ్ తాలూకా పాజిటివ్ టాక్ సంపాదించినా, ఆ ఎనర్జీ బాక్సాఫీస్‌కి చేరకపోవడం ఇప్పుడు ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది.


## విడాకుల తర్వాత మళ్లీ పెళ్లి చేసిన టాలీవుడ్ జంటలు



**హైదరాబాద్** టాలీవుడ్‌లో ప్రేమ, వివాహం, విడాకులు, మళ్లీ ప్రేమ, మరోసారి వివాహంఇవన్నీ ఇప్పుడు అసాధారణం కాదని సెలబ్రిటీలు స్వయంగా నిరూపిస్తున్నారు. ఒకసారి ముగిసిన బంధం తర్వాత జీవితంలో కొత్త ఆరంభానికి ముందు వచ్చిన ప్రేమను స్వీకరించి, రెండో వివాహంతో జీవితాన్ని కొత్త దిశలో నడిపిన జంటలు ఇండస్ట్రీలో పెరుగుతున్నారు. కొందరు ప్రేమ వివాహంతో, మరికొందరు పెద్దల ఆమోదంతో పెళ్లి చేసుకుని.. వ్యక్తిగత కారణాలతో విడిపోయినా, తర్వాత మళ్లీ ప్రేమలో పడి కొత్త జీవితాన్ని మొదలుపెట్టారు. ఈ తరహా జీవిత ప్రయాణంలో ప్రముఖ నటులు, నటీమణులు కూడా ఉన్నారు. ఒక్కసారి ముగిసిన బంధం జీవితాన్ని నిలిపివేయదనే భావనతో, కొత్త ఆశలు, కొత్త అనుబంధాలతో మరో దశలోకి అడుగుపెట్టిన సెలబ్రిటీ జంటల కథలు అభిమానుల్లో ఆసక్తిని రేపుతున్నాయి. సామాజిక వేదికల్లోను ఈ జంటలపై చర్చలు పెరుగుతూనే ఉన్నాయి. ప్రేమ, మనస్పర్థలు, ఒప్పందాలు, విభేదాలుఇవన్నీ జీవితంలో భాగమని, మళ్లీ ప్రేమను స్వీకరించడం జీవితానికి మరో అవకాశం ఇవ్వడమేనని చాలా మంది అంటున్నారు. టాలీవుడ్‌లో ఈ తరహా రెండో వివాహాలతో కొత్త అధ్యాయాలు ప్రారంభించిన జంటల్లో ప్రముఖులు కూడా ఉన్నారు. వ్యక్తిగత జీవితం ఎంతగా కష్టాలు ఎదురిచ్చినా.. తమ భావోద్వేగాలకు నిజాయితీగా, కొత్త బంధాలకు ఆత్మీయంగా ముందడుగు వేసిన సెలబ్రిటీలు ఇప్పుడు మరోసారి సంతోషాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ తరహా కొత్త సంబంధాల నేపథ్యంలో కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ వర్గాల ఆశీర్వాదాలతో ప్రారంభమైన కొత్త బంధాలు టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. ప్రేమకైనా, వివాహానికైనా ఒకే అవకాశం కాదుఅవసరమైతే మరోసారి హృదయం తెరచుకోవచ్చు అని ఈ జంటలు ఉదాహరణగా నిలుస్తున్నారు.

## 'తుంబాడ్' దర్శకుడు కొత్త ప్రయోగంతో..

## జనవరి 16న ప్రేక్షకుల ముందుకు 'మయసభ'




**హైదరాబాద్** హారర్ ఫాంటసీ జానర్‌కు కొత్త ఊపునిచ్చిన 'తుంబాడ్'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహి అనిల్ బార్వే మళ్లీ ఒక వినూత్న కంటెంట్‌తో ప్రేక్షకులను పలకరించబోతున్నారు. ఆయన తాజా చిత్రం 'మయసభ: ది హాల్ ఆఫ్ ఇల్యూజన్' విడుదలకు సిద్ధమైంది. పికల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో, జిర్కాన్ ఫిల్మ్స్ పీ లిమిటెడ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో జావేద్ జాఫేరీ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, వీణా జాంకర్, దీపక్ దామ్లే, మహమ్మద్ సమద్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మిస్టరీ, ఫాంటసీ, సైకలాజికల్ ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా కాన్సెప్ట్‌పై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రత్యేకమైన విజువల్ టోన్‌తో, కథన ప్రదర్శనలో కొత్త కోణాన్ని చూపించేందుకు బార్వే సీరియస్‌గా కృషి చేసినట్లు యూనిట్ వెల్లడించింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. 'మయసభ'ను 2026 జనవరి 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రాహి అనిల్ బార్వే ప్రత్యేకమైన స్టోరీటెల్లింగ్‌కు పేరుగాంచినందున, ఈసారి కూడా ఏదో కొత్త అనుభూతి ఇవ్వబోతుందనే అంచనాలు ప్రేక్షకుల్లో పెరుగుతున్నా

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com